## అయ్యప్ప ఆలయంలో ప్రత్యేక పూజలు



మణికంఠుడి మూలమూర్తికి పూజలు చేస్తున్న అర్చకుడు రాముశర్మ

కోరుట్ల, నవంబర్ 20: పట్టణంలోని అయ్యప్ప, జ్ఞాన సరస్వతీ మాత దేవాలయంలో మండల దీక్షలో భాగంగా అయ్యప్ప స్వాములు సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకుడు పాలెపు రాముశర్మ వైదిక నిర్వహణలో మణికంఠుడి మూలమూర్తికి పంచామృభిషేకం జరిపించారు. ఇక్కడ అయ్యప్ప ఆలయ కమిటీ అధ్యక్షుడు అంబటి శ్రీనివాస్, దీక్షా స్వాములు, భక్తులు ఉన్నారు

## పవర్ లిఫ్టింగ్ పోటీల్లో ప్రతిభ

కోరుట్ల, నవంబర్ 20: రాష్ట్ర స్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీల్లో కోరుట్లకు చెందిన యువకులు ప్రతిభ కనబర్చి పతకాలు సాధించారు. సోమవారం హైదరాబాద్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి ఇండియన్ పవర్ లిఫ్టింగ్ పోటీల్లో పట్టణానికి చెందిన ఎంఏ హాదీ 105 కిలోల కేటగిరిలో ఫుల్ క్లాసిక్ పవర్ లిఫ్టింగ్ బెంచ్ ప్రెస్‌లో బంగారు పతాకం, ఠాకూర్ పృథ్వీ రాజ్‌సింగ్ 70 కిలోల బెంచ్ ప్రెస్ విభాగంలో వెండి పతకం, అయిలాపూర్ గ్రామానికి చెందిన గౌరు చైతన్య 75 కేజీల విభాగంలో ఫుల్ క్లాసిక్ పవర్ లిఫ్టింగ్, డెడ్ లిఫ్ట్‌లో బంగారు పతాకం, 120 కేజీల విభాగంలో గౌడ సాయి బంగారు పతాకం కైవసం చేసుకున్నారు. పతకాలు సాధించగా వీరిని కోరుట్ల వాలీబాల్ అసోసియేషన్ కార్యదర్శి మహ్మద్ అబ్దుల్ బారీ, పలువురు క్రీడాకారులు అభినందించారు.

## జాతీయ స్థాయి పోటీల్లో కోరుట్ల విద్యార్థులు..



ప్రతిభ చూపిన విద్యార్థులతో నిర్వాహకులు

కోరుట్ల, నవంబర్ 20: జాతీయ స్థాయి కరాటే పోటీల్లో కోరుట్లకు చెందిన ఒకినావా స్కూల్ ఆఫ్ కరాటే విద్యార్థులు ప్రతిభ చూపారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఇటీవల జరిగిన కాంటినెంటల్ షాటోకాన్ కరాటే డూ ఆధ్వర్యంలో ఆల్ ఇండియా ఓపెన్ కరాటే చాంపియన్ షిప్ సీఎస్‌కేఐ కప్ పోటీల్లో విద్యార్థులు 5 బంగారు పతకాలు, 6 వెండి పతాకాలు, 10 కాంస్య పతకాలు కైవసం చేసుకున్నారు. పతకాలను టోర్నమెంట్ ఆర్గనైజర్ ఇప్ప శ్రీనివాస్ చేతుల మీదుగా అందుకున్నారు. పతకాలు సాధించిన విద్యార్థులను సినీ హీరో సుమన్, తెలంగాణ కరాటే చీఫ్ వసంత్ కుమార్, కోచ్ అల్లె రమేశ్ అభినందించారు.

## ఓబులాపూర్ గ్రామశివారులో మద్యం పట్టివేత

మల్లాపూర్, నవంబర్ 20: ఓబులాపూర్ గ్రామ శివారులో అక్రమంగా ఓ దాబాలో మద్యం విక్రయిస్తున్నారనే సమాచారంతో సోమవారం స్థానిక ఎస్‌ఐ నవీన్‌కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో అక్రమంగా నిల్వ ఉన్న రూ.15 వేల విలువైన మద్యాన్ని పట్టుకొని సీజ్ చేసినట్లు పేర్కొన్నారు.

## ఏడో రోజూ వైభవంగా గోదావరి హారతి..

ధర్మపురి, నవంబర్ 20: కార్తీక మాసం సందర్భంగా ధర్మపురి క్షేత్రంలో ఏడురోజులుగా గోదావరి హారతి కార్యక్రమం వైభవంగా కొనసాగుతున్నది. కార్తీక మాసం ఏడో రోజైన సోమవారం లక్ష్మీనరసింహా స్వామివారి ఆలయం నుంచి సాయంత్రం వేళలో దేవస్థాన సిబ్బంది మేళతాళాలతో గోదావరి నది వద్దకు చేరుకున్నారు. గోదావరి ఒడ్డున పండితులు గోదావరి నదికి ప్రత్యేక పూజలు చేశారు. పూజల అనంతరం గోదావరికి భక్తిశ్రద్ధలతో హారతినిచ్చారు. కార్తీక మాసంలో మొదటి సోమవారం సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని గోదావరిలో కార్తీక దీపాలను వదిలి భక్తి ప్రవత్తులను చాటుకున్నారు. కార్యక్రమంలో దేవస్థానం ఈవో సంకటాల శ్రీనివాస్, రెనొవేషన్ కమిటీ సభ్యులు ఇందారపు రామన్న, వేద పండితులు బొజ్జ రమేశ్‌శర్మ, ముత్యాల శర్మ, పాలెపు ప్రవీణ్‌కుమార్‌శర్మ, సూపరింటెండెంట్ ద్యావళ్ల కిరణ్‌కుమార్, సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్, ఉప ప్రధానార్చకుడు నేరెళ్ల శ్రీనివాసాచారి, ముఖ్య అర్చకులు నంబి శ్రీనివాసాచార్యులు, అభిషేకం పురోహితులు బొజ్జ సంతోష్‌కుమార్, సంపత్‌కుమార్, రాజగోపాల్, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.



పార్టీలో చేరిన యువకులతో ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు



పార్టీలో చేరిన వారితో కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు

# ప్రతిపక్షాల మాటలు నమ్మవద్దు

- కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు
- బీఆర్ఎస్ పార్టీలో చేరిన ముత్యంపేట గ్రామ కుల సంఘాల సభ్యులు

మెట్‌పల్లి, నవంబర్ 20: ప్రతిపక్షాలు చెప్పే మాటలకు ఆగం కావద్దు.. మళ్లీ మోసపోవద్దు.. అని కోరుట్ల ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు అన్నారు. సోమవారం పట్టణంలోని అంబేద్కర్ నగర్, ఇబ్రహీంపట్నం మండలం గోదూర్, మల్లాపూర్ మండలం ముత్యంపేట గ్రామాలకు చెందిన కుమ్మరి, గంగపుత్ర, పెరిక, అంబేద్కర్ యువజన సంఘాలకు చెందిన పలువురు యువకులు, మహిళలు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పనిచేసే ప్రభుత్వానికి అండగా నిలవాలని అన్నారు. అరవై ఏండ్లలో కాంగ్రెస్ చేసిందేమీ లేదని, కేవలం తొమ్మిదేండ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమంలో రాష్ర్టాన్ని దేశంలోనే రోల్ మోడల్‌గా తీర్చిదిద్దామన్నారు. మళ్లీ బీఆర్ఎస్సే అధికారంలోకి వస్తుందని, సీఎంగా కేసీఆర్ హ్యాట్రిక్ అవడం ఖాయమని అన్నారు. పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తకూ మంచి గుర్తింపు ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి మార్గం గంగాధర్, అరిసె మురళి, వైస్ ఎంపీపీ గౌరు నగేశ్, గ్రామశాఖ అధ్యక్షుడు చింతల రమేశ్, ఉపాధ్యక్షుడు సుద్దాల విజయ్, నాయకులు దొడె గంగనర్సయ్య, కుల సంఘాల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.




మెట్‌పల్లి : ప్రచారం చేస్తున్న కల్వకుంట్ల సరోజన, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు



కోరుట్ల: సంజయ్ సతీమణి కల్వకుంట్ల దీప్తిని బొట్టు పెట్టి ఆశీర్వదిస్తున్న మహిళ

# గడపగడపకూ వెళ్తూ.. ఓటు అభ్యర్థిస్తూ

- బీఆర్ఎస్ అభ్యర్థి సంజయ్ కల్వకుంట్లకు మద్దతుగా గ్రామాల్లో విస్తృత ప్రచారం
- మ్యానిఫెస్టో పత్రాలు అందించి ఓటు అభ్యర్థించిన శ్రేణులు



కోరుట్ల : ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

మెట్‌పల్లి, నవంబర్ 20: పట్టణంలోని పదో వార్డులో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డా. సంజయ్ కల్వకుంట్లకు మద్దతుగా ఆయన తల్లి కల్వకుంట్ల సరోజన, బీఆర్ఎస్ శ్రేణులు సోమవారం ఇంటింటా ప్రచారం చేశారు. నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు సంజయ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆమె ఓటర్లను కోరారు. ఆమె వెంట మున్సిపల్ చైర్‌పర్సన్ రాణవేని సుజాత, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు బోయినపల్లి చంద్రశేఖర్‌రావు, కౌన్సిలర్లు ఎనగందుల వనజ, ఉజగిరి లక్ష్మి, గైని లావణ్య, ద్యావతి అరుణ, జరుపుల భారతి, నాయకులు పాల్గొన్నారు.



ఇబ్రహీంపట్నం: ఓటర్లను ఓటు అభ్యర్థిస్తున్న డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల సోదరి

### సంజయ్ కల్వకుంట్ల సతీమణి దీప్తి ప్రచారం

కోరుట్ల, నవంబర్ 20: పట్టణంలోని 1వ వార్డులో కోరుట్ల బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల సతీమణి కల్వకుంట్ల దీప్తి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డులో గడప గడపకూ తిరుగుతూ బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేయాలని అభ్యర్థించారు. తొమ్మిదేళ్ల బీఆర్ఎస్ పాలనలో సీఎం కేసీఆర్ చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు, మళ్లీ అధికారంలోకి వస్తే చేపట్టబోయే సంక్షేమ పథకాల అమలు తీరును వివరించారు. మ్యానిఫెస్టో అందజేసి బీఆర్ఎస్ అధికారంలోకి వస్తేనే అనుకున్న పనులు నెరవేరుతాయని తెలిపారు. కోరుట్ల నియోజకవర్గ అభివృద్ధి కోసం స్థానికుడైన డాక్టర్ సంజయ్ కల్వకుంట్లనే ఆశీర్వదించాలని దీప్తి కోరారు. ఇక్కడ మాజీ కౌన్సిలర్లు గంద్ర శిల్పారావు, సంగ లింగం, నాయకులు జాల వినోద్‌కుమార్, భూపెల్లి నగేశ్, తదితరులున్నారు.

### ఇబ్రహీంపట్నంలో సంజయ్ సోదరి సమత

ఇబ్రహీంపట్నం, నవంబర్ 20: మండల కేంద్రంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సంజయ్ కల్వకుంట్ల సోదరి డాక్టర్ సమత బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి ఇంటింటా తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. గోదూర్‌లో ఎంపీపీ జాజాల భీమేశ్వరి ఇంటింటా ప్రచారం చేస్తూ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో సర్పంచుల ఫోరం అధ్యక్షురాలు నేమూరి లత, ఎంపీటీసీ సభ్యులు చిన్నారెడ్డి, తుమ్మని రాములు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు దశరథ్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు నేమూరి సత్యనారాయణ, జాజాల జగన్‌రావు, రెబ్బాటి రాజేందర్, శ్రీనివాస్‌రావు, జేడీ సుమన్, నేమూరి రమేశ్, రాజేందర్, సుంకెం రాజశేఖర్, అశోక్, విపుల్, పాల్గొన్నారు.